# ది ప్లాన్

యం.డి. యస్దాని

**వైదేహికి చాలా టెన్షన్‌గా ఉంది. ఉదయం నుంచి ట్రై చేస్తున్నా తన భర్త సెల్ ఆఫ్ చేసినట్టు సౌండ్ వస్తోంది. ఆఫీసుకు ఫోన్ చేసినా అతని గురించి ఎలాంటి సమాచారం దొరకడంలేదు.**

'పోనీ హైదరాబాద్‌కు తిరిగి వెళ్లిపోతే?" అనుకుంది. ఇంతలో ఆమె సెల్ రింగ్ అయింది. తన భర్త మైత్రేయే అనుకొని ఆమెకు ప్రాణం లేచొచ్చినట్టు అనిపించి వెంటనే లిఫ్ట్ చేసి "హలో" అంది.

కానీ, ఆమె అంచనా తప్పయింది. అవతల నుంచి రాహుల్ గొంతు కర్కశంగా వినిపించి ఆమె భయపడిపోయింది.

"చంపేశాను! నీ భర్తనూ, నా భార్యను" కూల్‌గా అన్నాడతను.

అదిరిపడిందామె! "ఓహ్‌గాడ్! మైత్రేయను కూడా?"

"యస్! తప్పు ఇద్దరూ చేసినప్పుడు శిక్ష కూడా పంచుకోవాలిగా?" నవ్వాడతను. ఆమె హడలిపోయింది.

"మరీ ఈ విషయం?" ఆమె స్వరంలో ఆందోళన స్పష్టంగా వినిపించింది.

"మూడో కంటికి తెలీకుండా జాగ్రత్త పడ్డానులే! శవాల ఆచూకీ కూడా దొరకదు" చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పాడు.

సెల్ పట్టుకున్న ఆమె చేయి వణుకుతోంది. అది ఊహించిన రాహుల్ "డోన్ట్ బీ ఫియర్! నౌ ఉయ్ ఆర్ ఫ్రీ బర్డ్స్. ఇప్పుడు మనం కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్నాము. నువ్వు దాని గురించి మాత్రమే ఆలోచించు. నేను ఇంకొద్ది గంటల్లోనే బెంగుళూరులో ఉంటాను. ఇక నీ ఒళ్లో వాలడమే తరువాయి. బీ రెడీ!" అంటూ డిస్ కనెక్ట్ చేశాడు.

❄ ❄ ❄

రాహుల్, రమ్యా- మైత్రేయ, వైదేహి రెండు అందమయిన జంటలు. పక్క పక్క ఫ్లాట్స్‌లో గత కొద్దికాలంగా కాపురముంటున్నారు. చాలా కొద్ది సమయంలోనే వాళ్ల మధ్య మంచి స్నేహం కుదిరింది. రెండూ యువ జంటలే. ఎవరికీ పిల్లల్లేరు. ఏదో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న మైత్రేయ దాన్ని వదిలేసి సొంతంగా బిజినెస్ మొదలుపెట్టాడు.

"నీకు ఆసక్తి ఉంటే నువ్వూ నాతో జాయిన్ అవ్వవచ్చు." ఒకరోజు యధాలాపంగా అన్నాడు. రాహుల్ తన జీవిత భాగస్వామితో చర్చించి ఆ బిజినెస్‌లో భాగస్వామి అయ్యాడు. వాళ్ల స్నేహంలాగే వ్యాపారం కూడా అతి త్వరలోనే ఊపందుకుంది. ఒకసారి వాళ్లు "జాలీటూర్" అంటూ గార్డెన్ సిటీ బెంగుళూరుకు వచ్చారు. ఆ గార్డెన్ సిటీని చూడగానే మైత్రేయకు మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఆ రాత్రి డిన్నర్ తీసుకుంటున్నప్పుడు చెప్పాడు మైత్రేయ.

"మన బిజినెస్‌ను ఇక్కడ బెంగుళూరు సిటీలో ప్రారంభిస్తే ఎలా ఉంటుంది?"



అతని ఆలోచన రాహుల్‌కు నచ్చింది. కాని అంతలోనే ఒక సందేహం "కానీ దానికి ఇన్వెస్ట్ మెంట్ చాలా అవుతుందనుకుంటాను" అన్నాడు.

"దాని గురించి వర్రీ అయి మనం ఊరు కుంటే అక్కడే ఉండిపోతాం. ఉన్నత శిఖరాలను అందుకోవాలంటే శ్రమా, పెట్టుబడీ రెండూ తప్పవు" అంటూ ఫైనాన్స్‌ను ఎలా సర్దుబాటు చేయవచ్చో వివరించాడు మైత్రేయ.

రాహుల్ తృప్తిగా నిట్టూర్చి "ఏమంటావు రమ్య?" భార్యను ఉద్దేశించి అడిగాడు.

"ఏమో బాబు! మీ బిజినెస్ గొడవలు నాకు ఒక్క ముక్కా అర్థం కాదు. మీకు ఏది మంచి దనిపిస్తే అది చేయండి. మీ ఇష్టమే నా ఇష్టం" చెప్పిందామె.

"ఎందుకలా మూడీగా ఉంటావు? సలహా కూడా చెప్పలేవా? వైదేహిని చూడు ఎప్పుడూ ఎంత చలాకీగా ఉంటోందో. తను మైత్రేయకు చేదోడుగా ఉంటూ బిజినెస్ వ్యవహారాలన్నీ చక్కబెడుతోంది. నువ్వు ఏది పట్టించుకోవు" కోప్పడ్డాడు.

రమ్య నొచ్చుకొని అక్కడి నుంచి లేచి తన రూమ్‌లోకి వెళ్ళిపోయింది. అప్పుడు వైదేహి కల్పించుకుని–

"రాహుల్! ఎందుకు రమ్య మీద కోప్పడతావు? ఆమెకు ఆసక్తి లేని దాని గురించి ఆమె ఏమని సలహా చెబుతోంది? భర్త తన ముందే మరో స్త్రీని పొగిడితే ఏ భార్య సహించలేదు. ముందు వెళ్ళి రమ్యకు సారి చెప్పు" అంది.

రాహుల్ వాళ్ళకు "గుడ్‌నైట్" చెప్పి తన రూమ్‌లోకి వెళ్ళాడు.

❋ ❋ ❋

బెంగుళూరు బిజినెస్ పనులు చురుగ్గా సాగాయి. ఇంకో వారం రోజుల్లో అంతా పూర్తవబోతుంది. ఆ రాత్రి డిన్నర్ దగ్గర మైత్రేయ రాహుల్‌తో అన్నాడు.

"నువ్వు ఈ పది రోజులు బెంగుళూరులోనే ఉంటే బాగుంటుంది."

"నేనా?"

"ఎనీ ప్రాబ్లం?"

"ప్రాబ్లమని కాదు. నువ్వు ఉంటే బాగుంటుంది."

"నువ్వూ నేనూ ఇద్దరం బెంగుళూరుకు వెళ్ళిపోతే ఇక్కడి పరిస్థితి ఏమిటి? కొత్త బిజినెస్ మోజులో పడి మనం మనల్ని నిల బెట్టిన ఇక్కడి బిజినెస్‌ను నిర్లక్ష్యం

## దండాలు దండాలు

**బుట్టలో నుంచి**
**కాల సర్పంలా**
**బుస్సున లేచిన సముద్రుడా!**
**ఎంత పనిచేశావు?**
**కన్నుమూసి తెరిచేలోగా**
**చటుక్కున కాటేసిపోయావు**
**మళ్ళీ ఏమీ ఎరగనట్టు...**
**పోయినోళ్లందరూ**
**మంచోళ్ళే, అదృష్టవంతులే**
**సర్ప దష్టులమై**
**విషం దిగని శరీరాల్తో**
**విలవిల్లాడుతూ మేము**
**ఎక్కుపెట్టండి రాముళ్ళారా**
**మరిన్ని సాయాల కోదండాలు**
**ఆదుకుంటున్న వారికి**
**కోటి కోటి దండాలు.**



– మాధవీ సనారా

చేసుకోకూడదు. కావాలంటే నీతో వైదేహి కూడా వస్తోంది. మీరిద్దరూ అక్కడన్నీ చక్కబెట్టి వచ్చేస్తే ఇక మనం అన్నీ పనులూ బ్యాలన్స్‌గా డీల్ చేసుకోవచ్చు.

రాహుల్ ఎప్పటిలాగే భార్య వంక చూశాడు. ఆమె ధోరణిలో మౌనంగా ఉండి పోయింది. అది గమనించిన మైత్రేయ–

"రాహుల్ వైదేహిలతో పాటు నువ్వూ వెళ్ళొచ్చుగా రమ్య" అడిగాడు.

రమ్య ఉలిక్కిపడింది. "బెంగుళూరు చలి వాతావరణం నాకు అస్సలు పడదు బాబు. క్రితం సారి రెండు రోజులు ఉండి వస్తేనే వారం రోజులు జలుబు జ్వరంతో బాధపడిన విషయం మీ అందరికీ గుర్తుందిగా?" ఆమె అలా తప్పించుకోవడంతో అయిష్టంగానే వైదేహితో కలసి బెంగుళూరుకు వచ్చాడు రాహుల్.

❋ ❋ ❋

బెంగుళూరులో ఆ రోజంతా వర్క్‌లో బిజీగా ఉండి రాత్రికి హోటల్‌కు చేరుకుని మైత్రేయకు ఫోన్ చేసి జరిగిన విశేషాలు వివరించి, డిన్నర్ కానిచ్చాక "గుడ్‌నైట్" చెప్పుకుని ఎవరి రూమ్స్‌కు వాళ్ళు వెళ్లిపోయారు రాహుల్, వైదేహి.

రాహుల్ కొద్దిసేపు పుస్తకం తిరగేశారు. బేజారుగా అనిపించింది. చలి తన ప్రతాపం చూపిస్తోంది. అతనికి రమ్య గుర్తుకు వచ్చింది. "ప్చ్...! తనూ వచ్చి ఉంటే ఎంత బాగుండేది కదా? చల్లని ఈ రాత్రి ఆ అందాల భామ వెచ్చని కౌగిలిలో హాయిగా కరిగిపోయేవాడిని కదా?" భారంగా నిట్టూర్చాడతను. రమ్యకు ఫోన్ చేద్దాం అనుకుంటూ ఉండగా–

కాలింగ్ బెల్ మ్రోగితే తన ప్రయత్నం విరమించి వెళ్ళి తలుపు తీశాడు. ఎదురుగా వైదేహి.

"ఏమిటి వైదేహి? ఎనీ ప్రోబ్లం?" అడిగాడు.

"రేపటి మన ప్రోగ్రామ్స్ గురించి కొద్దిసేపు డిస్కస్ చేస్తే బాగుండును అనిపిస్తేనూ"

"వై నాట్! కమీన్" లోనికి ఆహ్వానించాడామెను. వైదేహి నీలం రంగు ట్రాన్స్‌పరెంట్ నైటీలో అజంతా శిల్పంలా ఉంది. ఆమె కూర్చోవడంలో నైటీ పైకి జరిగి నునువైన పచ్చని కాలి పిక్కలు అందంగా దర్శనమిస్తున్నాయి.

ఆమె చలికేమో రెండు చేతులను దగ్గరగా చేసుకుంది. దాంతో ఎత్తయిన ఆమె ఎద సంపద ఉప్పొంగి కనువిందు చేస్తూ కవ్విస్తుంటే అతనికి ఇబ్బందిగా అనిపించింది.


ఆమె ఎదురుగా కూర్చున్న అతను తేరుకుని "చెప్పు. ఏమిటి రేపటి మన ప్రోగ్రామ్స్?"

ఆమె సమాధానం చెప్పలేదు. దొండపండులా ఎర్రగా ఉన్న తన క్రింది పెదవిని మునిపంట నొక్కి అతని కళ్ళల్లో మత్తుగా చూస్తోంది. ఆమె కొత్త ప్రవర్తనతో అతని పెదాలు తడారిపోయాయి.

ఆమె అతని తలనందుకుని తన గుండెలకు వేసి అమాంతం హత్తుకుంది. ఒక్క క్షణం అతనికేం అర్థం కాలేదు. పూలచెండుల్లో ముఖం దిగిపోతున్నట్టు అనిపించింది.

ఆమె అతన్ని అలాగే పట్టుకుని మంచం మీద వెనక్కు వాలింది. తన ప్రమేయం లేకుండానే అతను ఆమె మీద పడ్డాడు. అతని వీపు చుట్టు చేతులు బిగించిందామె. ఇక ఒక్క క్షణం

## డాఫ్నియా మీద విఠలాచారి ప్రభావము



విఠలాచారి సినిమాలు చాలామందికి గుర్తు ఉండే ఉంటుంది. శత్రువులనుంచి తప్పించుకోడానికి ఆకారాలు మార్చుకోడం ఆ సినిమాల్లో ప్రధానాంశంగా పిల్లలను ఆనందపరిచేది.

డాఫ్నియా అంతగా రూపాలు మార్చకపోయినా చేపల నుంచి తప్పించుకోడానికి ఆ విద్యలో ప్రావీణ్యం చూపిస్తుంది. అసలు రూపాన్ని మార్చుకోవడాన్ని శాస్త్రీయంగా పాలీమార్ఫిజమ్ (బహు రూపకత) అంటారు. ఇదే విషయం దీనిలో ఎండాకాలం చలికాలం ఆధారంగా జరుగుతుంది. దీనిని సైక్లోమార్ఫోసిస్ (చక్రీయ బహురూపకత) అంటారు. కాస్త వివరాల్లోకి పోదాం.

ఎండాకాలంలో డాఫ్నియా తల దీర్ఘంగా సాగిపోతుంది. తల మీద శిఖరం హెల్మెట్‌గా రూపొంది పారదర్శకంగా ముందుకు పొడుచుకుని వస్తుంది. చలికాలం రాగానే ఈ హెల్మెట్ పొట్టిగా అయి తల గుండ్రంగా మారిపోతుంది. అధిక ఉష్ణోగ్రతలు, దీర్ఘ పగటిపూటలు, నీటి అలజడులు, కాంతి వంటివి హెల్మెట్ దీర్ఘంగా మారడానికి తోడ్పడతాయి. అలాకాక చలికాలంలో పగటి పూటలు పొట్టిగా ఉంటాయి. మంచు ఏర్పడి నీటి అలజడి తగ్గుతుంది. మరి హెల్మెట్ అవసరం తరిగిపోతుంది.

ఈ తతంగం అంతా ఎందుకో అనిపిస్తుంది. కాని విషయంలోకి లోతుగా పోతే చేపల దాడి నుంచి తప్పించుకోడానికే ఈ తాపత్రయం అంతా. అంతే కాదు చేపలు బాగా చురుకుగా వేట జరిపే కాలాల్లో డాఫ్నియా సైజు కూడా తగ్గిపోతుంది. అంత సులభంగా చేపలకి కనబడవు. ఇలా హెల్మెట్ దీర్ఘంగా ఎదగడంతోబాటు వాటి గ్రుడ్ల కోశాలు కనబడకుండా సూక్ష్మంగా అయిపోతాయి. ఇలా చేపల దాడి నుంచి తప్పించుకోడానికి తమ ఆకారాలలో ఎన్నో మార్పులు సంతరించుకోడం జంతువుల్లో ఒక విశేషమే.

**– జమ్మి కోనేటిరావు**

ఆలస్యం చేసినా ఇక జీవితంలో తను మైత్రేయ కళ్ళలో కానీ రమ్య కళ్ళలో కానీ సూటిగా చూడలేనని గుర్తొచ్చి అతనిలో విచక్షణ మేలుకుంది. బలాన్నంతా కూడదీసుకుని ఆమె పట్టు నుంచి విడిపించుకుని నిలబడ్డాడు. అతని వైపు కైపుగా చూసిందామె.

"వైదేహి! ఏమిటిది?" కోపంగా అరిచాడు.

"రాహుల్ ప్లీజ్!" ఒక్కసారి అతని చేతినందుకుని తన పెదాలకు ఆన్చుకుంది.

ఆ చేతిని అలాగే లాగి ఆమె చెంపమీద ఒక్కటిచ్చాడతను. ఆమె సుకుమార బుగ్గ కందిపోయింది. బాధగా చెంప పట్టుకుని రోషంతో అతని వైపు చూస్తూ–

"కోరి వచ్చానని చులకన చేస్తున్నావా?" ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి. గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయి. బుసకొడుతున్న నాగినిలా ఉందామె.

"స్టాపిట్! చదువుకున్నదానివి, మరొకరికి ఇల్లాలివి. ఇలా క్షణికావేశంతో బజారుమనిషిలా ప్రవర్తిస్తున్నావు. మనమీద ఎంత నమ్మకం లేకపోతే నా భార్య, నీ భర్త మనల్ని ఇంత దూరం పంపిస్తారు? అలాంటి వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేసి మనం ప్రశాంతంగా ఉండగలమా? మనస్ఫూర్తిగా వాళ్ళతో కాపురం చేయగలమా?"

ఆమె నవ్వింది. ముందు చిన్నగా తరువాత పెద్దగా పడి పడి నవ్వింది. అర్థంకాక ఆమె వైపు విసుగ్గా చూశాడతను.

"ఎవరి నమ్మకం గురించి నువ్వింత నమ్మకంగా చెబుతున్నావు రాహుల్! నీభార్యా, నా భర్త గురించా? నువ్వొక అమాయకపు చక్రవర్తివి! నీ అమాయకత్వమే వాళ్ళిద్దరికి రక్షణ అయింది. నీ ఈ నమ్మకమే వాళ్ళను కాపాడుతోంది. నేను నిస్సహాయురాల్ని ఏమీ చేయలేని చేతగానిదాన్ని. అందుకే వాళ్ళిద్దరూ చేస్తున్న తప్పును మనిద్దరమూ చేస్తే తప్పు లేదనిపించింది."

"ఐసే స్టాపిడ్! నా భార్య గురించి చెడుగా ఒక్క మాట మాట్లాడావో చంపేస్తాను.." ఆవేశంగా అరిచాడతను.

"మీ ఆవిడ రాసలీలలు తెలిస్తే ముందు దాన్ని చంపేస్తావు. అందుకే ఇన్ని రోజులుగా నాకు తెలిసినా నోరు మూసుకుని ఉన్నాను".

"నేను నమ్మను".

"వన్ మినిట్ చాలు నిన్ను నమ్మించడానికి" అంటూ ఆమె ఫోన్ అందుకుని నెంబర్ డయల్ చేసి అవతల ఫోన్ లిఫ్ట్ చేశాక రిసీవర్ రాహుల్ చేతికిస్తూ మాట్లాడవద్దని చేత్తో సైగ చేసింది.

అతను ఆమె వైపు అయోమయంగా చూస్తూ రిసీవర్‌ను మౌనంగా చెవికి ఆన్చుకున్నాడు.

అటునుంచి 'హలో!" అని రమ్య గొంతు వినిపించింది.

"హలో... హలో... ఎవరు? మాట్లాడరేమిటీ? హలో.... అబ్బా... మైత్రేయ...! అక్కడ ముట్టుకోవద్దు ప్లీజ్ నాకు కితకితలూ..." అంటూ కిల కిలా నవ్వుతోంది. అతని చేతిలో నుంచి రిసీవర్ జారిపోయింది. అతని కళ్ళు నిప్పు కణికలు అయ్యాయి. పిడికిళ్ళు కసిగా బిగుసుకున్నాయి. అక్కడ నుంచి ఆవేశంగా కదిలాడతను.

❋ ❋ ❋

బెంగుళూరు ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్ లాండ్ కావడంతో ఆలోచనలనుండి తేరుకున్నాడు రాహుల్. అప్పటికే అర్ధరాత్రి అయింది. అతను హోటల్ చేరుకుని వైదేహి రూమ్ డోర్ నాక్ చేశాడు. తలుపు తీసిన వైదేహి అతన్ని చూసి గాభర పడింది.

"ఎంత పని చేశావు రాహుల్!"

అతను నవ్వి,లోనికొచ్చి తలుపేశాడు. తరువాత ఆమె చేతిని అందుకుని మరో చేతిని ఆమె నడుం చుట్టూ వేసి దగ్గరకు లాక్కున్నాడు. ఆమె భయంగా చూసింది.

"రెడ్‌హ్యాండ్‌గా దొరికిపోయారు. ఆవేశాన్ని ఆపుకోలేకపోయాను. ముందు ఆ మిత్ర ద్రోహినీ, తరువాత దాన్నీ కాల్చి చంపాను" ఏదో ఎలుకను చంపినంత నింపాదిగా అన్నాడతను.

"ఈ విషయం పోలీసులకు తెలిస్తే?" ఆమె కళ్ళలో భయం ఇంకా నాట్యం చేస్తూనే ఉంది.

"ఎలా తెలుస్తుంది? వాళ్ళ గురించి విచారించేటంతటి దగ్గరి బంధు మిత్రులెవరూ లేరు. సో మనకేం భయం? హైద్రాబాద్‌లో బిజినెస్ కట్టి పెట్టి ఈ కొత్త ప్రదేశంలో మొదలు పెట్టిన దాన్ని కంటిన్యూ చేద్దాం".

ఆమె తృప్తిగా నిట్టూర్చి అతని గుండెల మీద వాలి "ఐ లవ్ యూ రాహుల్. ఈ మాట నేను ఎన్నోసార్లు అనుకున్నాను నా అందానికి తగ్గవాడివి నువ్వే అని. కానీ నా దురదృష్టం కొద్దీ ఆ దౌర్భాగ్యుడి భార్యనై నరకవేదన అనుభవించాను.

నిజానికి వాడితో నేను శారీరకంగా దగ్గరైనా నేను నీతోనే ఊహల్లో విహరించేదాన్ని. ఏది ఏమైనా వాడి పీడ విరగడైనందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇక నీకు నేనూ, నాకు నువ్వు" అంటూ అతని కళ్ళల్లోకి మత్తుగా చూసింది.

అతను నవ్వాడు చిన్నగా. తరువాత

కొంచెం పెద్దగా ఆ తరువాత బిగ్గరగా. ఆమె అతని వైపు భయంగా చూస్తూ ఒక అడుగు వెనక్కు వేసింది.

అతను ఆమె చేయి పట్టుకుని "నీకో సర్‌ప్రైజ్. నాతోరా" అంటూ ఆమెను పక్కనున్న తన గదిలోకి తీసుకెళ్ళాడు.

అక్కడి దృశ్యం చూసి బిర్ర బిగుసుకు పోయిందామె.

మైత్రేయ నోటికి ప్లాస్టర్ వేసి కుర్చీకి కట్టేసి ఉన్నారు. అతని ముందు టీ.వి. ఉంది. దాంట్లో అతను పక్క గదిలో ఇందాక రాహుల్‌కు వైదేహికి జరిగిన సంభాషణ టాకీ ఫిలింలా చూశాడని అతని కళ్ళు చూస్తూనే అర్థమవుతోంది.

తన టైలో దాగిన బుల్లి కెమెరానూ, మైక్రోఫోన్‌ను బయటకు తీసి పక్కన పెట్టాడు రాహుల్.

శిలా ప్రతిమలా నిలబడిపోయి ఉన్న వైదేహి వైపు చూస్తూ – "వెల్-వెల్!" ఆదర్శ దంపతులంటే మీరే. చాలామంచి ప్లాన్ వేశారు నా ఆస్తి కాజేసేందుకు. కాని దురదృష్టం మిమ్మల్ని వెంటాడింది. మీరు ఘోరంగా ఓడిపోయారు."

రాహుల్ నింపాదిగా సిగరెట్ వెలిగించాడు.

"మైత్రేయా! మై ఫ్రెండ్, నేను అమాయకుడ్నే! బట్ నువ్వు అనుకున్నంత కాదు. ఇది నువ్వు గ్రహించకపోవడం నువ్వు చేసిన మొదటి తప్పు. నీ భార్య నోటి వెంట నా భార్య గురించి చెడుగా విన్న వెంటనే నేను కోపంతో రగిలిపోయి మీరు సెట్ చేసిన నా భార్య వాయిస్ ఫోన్‌లో విని పగతో రగిలిపోయి ఆమెను చంపేస్తానని మీరు అనుకోవడం మీరు చేసిన రెండో తప్పు.

వాయిస్ మిమిక్రీతో మీరు రికార్డ్ చేసిన సంభాషణ పట్ల తగిన జాగ్రత్త తీసుకోకపోవడం మీరు చేసిన మూడోదీ, అతి ప్రధానమైన తప్పు.

అదేమిటీ మా రమ్యకు కిత కితలు రానే రావు. ఈ విషయంలో ఆమెను నవ్వించాలని చాలాసార్లు ట్రై చేసి ఓడిపోయి ఉన్నాను నేను.

ఈ విషయాలేమీ తెలియని మీరు మిమిక్రీ ఆర్టిస్ట్ చేత రాంగ్ డైలాగ్స్ పలికించి నాకు అప్పుడే దొరికిపోయారు. నేను మాత్రం ఏమీ తెలియనివాడిలా ఆవేశం నటించి అక్కడి నుంచి బయలుదేరి హైద్రాబాద్‌కు వచ్చాను.

ఈ విషయం నీ ముద్దుల అర్ధాంగి ద్వారా తెలుసుకున్న నువ్వు దొంగచాటుగా మా ఇంట్లో వచ్చి నేను రావడంతో గాబరాపడి పారిపోతున్నట్టు నటించావు.

అందుకే మీ ఇద్దరికీ తగిన గుణపాఠం చెప్పాలనే నిన్ను నా రివాల్వర్ సహాయంతో బెదిరించి బుద్ధిగా ఇక్కడకు తీసుకొచ్చాను.

నిజంగా మంచిదైన నా భార్యను చెడుగా నిరూపించాలని నువ్వు అనుకున్నావు. కానీ నిజంగా అసలు నీ భార్య ఏమిటో నీకు తెలియాలని నేను ఇదంతా సెట్ చేసి నీకు చూపించాను.

సో! నీ చేతికి రివాల్వర్ ఇస్తాను. మా ఇద్దరిలో ఎవర్ని చంపుతావో నీ ఇష్టం" అంటూ మైత్రేయ చేతికున్న కట్లను విప్పి రివాల్వర్ అతని చేతికిచ్చాడు రాహుల్.

క్షణంలో వెయ్యోవంతు కూడా ఆలశ్యం చేయలేదు మైత్రేయ. వైదేహి మీద విచక్షణా రహితంగా మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. అతని చేతులు టిగ్గర్‌ను బలం కొద్దీ నొక్కుతున్నాయి. ఆ రివాల్వర్‌లో బుల్లెట్స్ కనుక ఉండి ఉంటే ఆ క్షణంలో అవి వైదేహి గుండెల్లో దిగబడిపోయి ఉండేవి.

వైదేహి మృత్యు భయంతో ఒణుకుతోంది. రివాల్వర్ వైపూ, రాహుల్ వైపూ మార్చి మార్చి చూస్తున్నాడు మైత్రేయ.

"వెల్‌డన్! ఇదీ ఆవేశమంటే! నా ప్లాన్ ఆమెను చంపించడం కాదు. చంపగలవు అని చూపించడం మాత్రమే" అంటూ రివాల్వర్‌ను లాక్కున్నాడు రాహుల్.

మన బిజినెస్‌లో నీవాటా చాలా తక్కువ. అది కూడా రుణాల రూపంలో తెచ్చిందే ఎక్కువ. సో ఇక నీ ప్లాన్ చాలా సింపుల్. ఈ బిజినెస్ నీ ఒక్కడి సొంతం కావాలి. అందుకే వైదేహిని ఎరగా వేసి నేను రమ్యను చంపేసేటంతటి ఆవేశాన్ని కలిగించావు. ఇక నేను ఆమెను చంపడం చట్టానికి చిక్కడం జీవితం మీద విరక్తి కలిగి బిజినెస్ గట్రా అంతా మరచిపోవడం సాఫీగా సాగిపోయి మీరు బాగుపడిపోవచ్చని కుట్ర పన్నారు. బట్ రమ్య మీద నాకు ఉన్న నమ్మకం ముందూ మా ఇద్దరి ప్రేమ ముందు మీ ఆట సాగలేదు.

సారీ ఫ్రెండ్స్! ఇక మీకు మిగిలింది ఏమీ లేదు. మీ వాటా కూడా మీ రుణదాతలకు చెందేలా చట్టరీత్యా ఏర్పాట్లు చేయమని రమ్యకు చెప్పాను. గో టూ హెల్" అంటూ బయటకు వచ్చేశాడతను. మర్నాడు పేపర్‌లో చూశాడు హైద్రాబాద్ దంపతులు బెంగుళూరులో ఆత్మహత్య అనే న్యూస్‌ను. ❋


**Statement of Ownership and other particulars of PRIYADATTA**

*Form IV (See Rule 8)*

1. Place of Publication : **CHENNAI**
2. Periodicity of Publication : **WEEKLY**
3. Printer's Name :
   **SRINIVASAN JAGANNATHAN**
   Whether Citizen of India : **Yes**
   Address :4, Sudha Royal Flats, 13th Cross Street, Hindu Colony, Nanganallur, **CHENNAI - 600 061.**
4. Publisher's Name :
   **J.V. SESHAIAH**
   Whether Citizen of India : **Yes**
   Address : 22, Madhava Perumal Koil St., Mylapore, **CHENNAI - 600 004.**
5. Deputy Editor's Name :
   **NARAYANA, J.**
   Whether Citizen of India : **Yes**
   Address : 24-G-1, Park Dugar Apts., Ramapuram, P.H. Road, **CHENNAI - 600 089.**
6. Names and Address of Individuals who own the News paper and partners or Shareholders holding more than one percent of the total capital.

a) **ANDHRA PRACHURANA PVT. LTD.,** 103/1 (New), Luz Church Road, Mylapore, **CHENNAI - 600 004.**

b) **PRAKATANA PVT. LTD.,** 103/1 (New), Luz Church Road, Mylapore, **CHENNAI - 600 004.**

I, **J.V. Seshaiah,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**(sd) J.V. SESHAIAH,**
Signature of the Publisher

01-03-2005